క్లుప్తంగా

గుంతల పూడ్చివేత

కాంగ్రెస్ అధ్యక్షుడు మాన్‌సింగ్ చొరవతో పనుల నిర్వహణ



మరమ్మతు పనులు చేయిస్తున్న అధికారులు

ధారూరు: మండలంలోని అంపల్లి చౌరస్తా నుంచి దోర్నాల్ మధ్య రోడ్డుపై పడిన పెద్ద గుంతను పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ డీఈ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పనులు చేపట్టారు. ఆగస్టు 29న రోడ్డుపై పడిన ఈ గుంతను వెంటనే పూడ్చకపోవడంతో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాన్‌సింగ్ చొరవతో అధికారులు మరమ్మతు పనులు నిర్వహించారు. డీఈ శ్రీనివాస్ బుధవారం సిబ్బందిని తీసుకవచ్చి దగ్గరుండి పైపులు వేయించి పనులు చేయించారు. దీంతో వాహనదారులు, ప్రజలు హర్షం వక్తం చేశారు. అనంతరం మాన్‌సింగ్‌ను అభినందించారు.

దాతల సాయం అభినందనీయం



టై, బెల్టులు అందజేస్తున్న గ్రామస్తులు

పరిగి: దాతల సాయం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాయిబాబా అన్నారు. బుధవారం మండల పరిధిలోని లక్ష్మీదేవిపల్లి ప్రాథమిక పాఠశాలలో గ్రామానికి చెందిన శ్రీశైలం టై, బెల్టులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దాతల సాయంతో పాఠశాలలు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు. పాఠశాలలకు వారు చేస్తున్న సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయన్నారు. విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని సూచించారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు



లబ్ధిదారులకు ఇళ్ల ప్రొసీడింగ్ అందిస్తున్న నాయకులు

కుల్కచర్ల: అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి పేర్కొన్నారు. బుధవారం కుల్కచర్ల మండల కేంద్రంలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రొసీడింగ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ కన్వీనర్ కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎల్లయ్య, జిల్లా రజక సంఘం ప్రధాన కార్యదర్శి మోత్కూరు వెంకటేశ్, నాయకులు కృష్ణయ్య, శ్రీనివాస్, సత్యయ్య, కొమ్ము శ్రీనివాస్, చాకలి మైపాల్, అంజి, బసయ్య, తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యం



రాంనగర్ కార్యకర్తల సమావేశంలో బీజేపీ నాయకులు

కుల్కచర్ల: స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా బీజేపీ శ్రేణులు పనిచేయాలని కుల్కచర్ల మండల అధ్యక్షుడు వెంకటయ్య ముదిరాజ్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు కాటనిపల్లి అంజిలయ్య పేర్కొన్నారు. బుధవారం రాంనగర్‌లో కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. స్థానిక ఎన్నికల్లో పోటీ చేయబోయే అభ్యర్థులు ఎవరైనా సరే బీజేపీ గెలుపునకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల కోఆర్డినేటర్ గాదె మల్లేశ్, మైపాల్, కొండ ఆంజనేయులు, హన్మంతు, రమేశ్, కృష్ణయ్య, యాదమ్మ, బుర్క వెంకటయ్య, పోషయ్య, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ అసిస్టెంట్‌లను తీసుకోవాలి

కుల్కచర్ల: విద్యార్థుల సంఖ్యను బట్టి అడ్జెస్ట్‌మెంట్‌తో విధులు నిర్వహించేందుకు స్కూల్ అసిస్టెంట్‌లను కూడా పరిగణనలోకి తీసుకోవాలని ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఆనంద్‌కుమార్ పేర్కొన్నారు. కేవలం ఎస్జీటీలను మాత్రమే ఉపయోగించడం బాధాకరమని పేర్కొన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్యను బట్టి ఉపాధ్యాయులను అడ్జెస్ట్ చేసి ఎస్జీటీలను మాత్రమే విధుల్లోకి తీసుకుంటున్నారన్నారు. ఈ విషయంలో స్కూల్ అసిస్టెంట్‌లను ఎందుకు పరిగణనలోకి తీసుకోవడం లేదని ప్రశ్నించారు. జిల్లా అధికారులు ఈ విషయాన్ని గ్రహించాలని కోరారు.

యూరియా కోసం ఆందోళన

- పీఏసీఎస్ ఎదుట బైఠాయింపు
- ఒక్కో బస్తా చాలదంటూ సొసైటీల వద్ద రైతుల ధర్నా



యాలాల: సొసైటీ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న రైతులు

యాలాల: యూరియా అందుబాటులో లేకపోవడంతో బుధవారం మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయం వద్ద రైతులు ఆందోళన నిర్వహించారు. ఉదయం నుంచి కార్యాలయం వద్ద పడిగాపులు పడితే తగినంత రాలేదని, ఒక్కో రైతుకు ఒకే బస్తా ఇవ్వడం వల్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఆందోళన బాటపట్టారు. సుమారు 11 గంటల ప్రాంతంలో లోడ్ రాగానే టోకెన్లు ఇచ్చారు. ఇక్కడి సొసైటీకి 225 బస్తాలు కేటాయించడంతో అందరికీ వస్తుందో లేదోనని అనుమానంతో ధర్నాకు దిగారు. లారీలోని మిగితా లోడ్ బషీరాబాద్ మండలానికి తరలించాల్సి ఉండగా దాన్ని అడ్డుకున్నారు. అందరికీ పంపిణీ చేశాకే లారీ కదలాలని హెచ్చరించారు. విషయం తెలుసుకున్న కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్కయ్య, వ్యకాస జిల్లా అధ్యక్షుడు బుగ్గప్ప రైతులకు మద్దతుగా నిలిచి రోడ్డుపై బైఠాయించారు. సమాచారం అందుకున్న యాలాల ఎస్ఐ విఠల్ తన సిబ్బందితో కార్యాలయం వద్దకు చేరుకొని వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. రైతులందరికీ యూరియా అందేలా టోకెన్లు అందజేస్తామని ఏఓ శ్వేతరాణి నచ్చజెప్పడంతో శాంతించారు. దాదాపు మూడు గంటల పాటు సొసైటీ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు.

పెద్దేముల్‌లో ..

తాండూరు రూరల్: పెద్దేముల్ మండల కేంద్రంలో రైతులు ఆందోళన చేపట్టారు. ఏఫ్ఏసీఎస్ కార్యాలయానికి యూరియా వచ్చిన విషయం తెలుసుకొని పెద్ద ఎత్తున తరలివచ్చి క్యూలైన్‌లో నిలబడ్డారు. తమ కార్యాలయానికి 200 మాత్రమే వచ్చాయని, ఒక్కో రైతుకు ఒక్కో బస్తా అందజేస్తామని అధికారులు చెప్పడంతో ఆందోళన చేపట్టారు. తమకు ఒక్కబస్తా చాలదని ఎక్కువ మొత్తంలో అవసరమని నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విషయం తెలుసుకున్న పెద్దేముల్ పోలీసులు అక్కడికి చేరుకొని రైతులను సముదాయించారు. కార్యాలయంలో పని చేస్తున్న ఓ ఉద్యోగి యూరియాను పక్కదారి పట్టిస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో అధికారులు స్పందించి సక్రమంగా పంపిణీ చేసేటట్లు చర్యలు తీసుకోవాలని కోరారు.

అధిక వసూలుపై రైతుల ఆగ్రహం

ధారూరు: అన్నదాతలకు యూరియా తీరని సమస్యగా మారుతోంది. నిత్యం పీఏసీఎస్, ఫర్టిలైజర్ దుకాణాల చుట్టూ తిరిగి పడిగాపులు కాస్తున్నారు. అవసరం ఉన్నది కొండంత, ఇచ్చేది కొసరంతగా ఉందని ఆరోపిస్తున్నారు. కొన్నిచోట్ల ఎక్కువ వసూలు చేస్తున్నట్లు పేర్కొంటున్నారు. బుధవారం ధారూరు మండల కేంద్రంలో మన గ్రోమోర్ ఫర్టిలైజర్ దుకాణంలో ఒక్కో యూరియా సంచికి సిబ్బంది అదనంగా రూ.3 నుంచి రూ.8 వరకు వసూలు చేశారని ఆరోపించారు. సంచి యూరియాకు రూ.267 తీసుకోవాల్సి ఉండగా రూ.270 నుంచి రూ.275 తీసుకోవడంపై రైతులు సిబ్బందిని ప్రశ్నించారు. వారు దురుసుగా ప్రవర్తించారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో అక్కడ కొద్దిసేపు గందరగోళ వాతావరణం నెలకొంది. దీనిపై ఏఈఓ సంతోష్‌ని వివరణ కోరగా.. యూరియా సంచికి నిర్ణీత ధర రూ.267 మాత్రమే తీసుకోవాలి. చిల్లర లేదని బుకాయిస్తే సరిపోదు. ఎక్కువ డబ్బులు తీసుకుంటున్నట్లు తమకు ఫిర్యాదు చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



తాండూరు రూరల్: పెద్దేముల్ ఏఫ్ఏసీఏస్ కార్యాలయం వద్ద క్యూలో రైతులు



ధారూరు: కుక్కింద మనగ్రోమోర్ ఫర్టిలైజర్ షాపు వద్ద బారులు తీరిన రైతులు

రోస్టర్ పాయింట్స్ సరిచేయండి

మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి వినతి



సుల్తాన్‌పూర్‌లో మంత్రిని సన్మానిస్తున్న మాలమహానాడు నాయకులు

పరిగి: రోస్టర్ పాయింట్‌లో మాలలకు అన్యాయం జరగకుండా సరిచేయాలని రాష్ట్ర ఉపాధి శిక్షణ, కర్మాగారాల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు వెంకటయ్య, అంబేడ్కర్ విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ వినతిపత్రం అందజేశారు. బుధవారం కొడంగల్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి వెళ్లి తిరిగి వస్తుండగా పట్టణ కేంద్రంలోని సుల్తాన్‌పూర్‌లో ఘనంగా సన్మానించి వినతిపత్రం అందజేశారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం ఉద్యోగ, ఉపాధ్యాయుల పదోన్నతుల్లో ఎస్సీ, ఎస్టీలకు రావల్సిన వాటను ఇప్పించాలని కోరారు. జీవో 2 ప్రకారం ఎడెక్వేసీ పూర్తయ్యిందని ఎస్సీ, ఎస్టీ రోస్టర్ పోస్టులను క్యారీ ఫార్వార్డ్ చేసి జనరల్ అభ్యర్థులకు కేటాయిస్తున్నారని మంత్రి దృష్టికి తెచ్చారు. ఈ విషయంపై సీఎం దృష్టికి తీసుకెళ్లి తమకు న్యాయం జరిగేల కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోళ్ల యాదయ్య, నర్సింహులు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి లయన్స్‌క్లబ్ చేయూత

- తాండూరు అధ్యక్షుడు శరణుబసప్ప
- అంగన్‌వాడీ కేంద్రానికి ఫర్నిచర్ అందజేత



అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులతో లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

తాండూరు: విద్యాభివృద్ధికి లయన్స్‌క్లబ్ చేయూతనిస్తోందని తాండూరు అధ్యక్షుడు శరణుబసప్ప పేర్కొన్నారు. బుధవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలో గాంధీనగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రానికి ఫర్నిచర్, ర్యాక్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శరణుబసప్ప మాట్లాడుతూ..పేద విద్యార్థులకు గుణాత్మక విద్య అందేలా లయన్స్‌క్లబ్ కృషి చేస్తోందన్నారు. సామాజిక సేవలో ముందు వరుసలో నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నటరాజ్, ప్రతినిధులు, ట్రెజరర్ గౌరీ శంకర్, సల్లా దామోదర్, ఓం ప్రకాశ్‌సోమాని, బసప్ప, సంగప్ప, అంగన్‌వాడీ సిబ్బంది, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ కక్షతోనే దుష్ప్రచారం



దౌల్తాబాద్: ధర్నాలో మాట్లాడుతున్న మహిపాల్

జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కోట్ల మహిపాల్

దౌల్తాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం సీబీఐ విచారణ కోరుతూ కేంద్రానికి లేఖ రాయడంపై మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు ధర్నా నిర్వహించారు. కాంగ్రెస్‌కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కోట్లమహిపాల్ మాట్లాడుతూ సీఎం సొంత నియోజకవర్గంలో యూరియా లేక రైతులు ఇబ్బందులు పడుతుంటే పట్టించుకునే వారు కరువయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీవైస్ ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, భీములు, రమేశ్, బాల్‌రాజు, ఆశప్ప, సంతోశ్, అశోక్ పాల్గొన్నారు.

కాళేశ్వరంపై కుట్ర తగదు..

దుద్యాల్: ప్రాజెక్ట్‌పై కుట్రలు తగవని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చాంద్ పాషా పేర్కొన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మండల కేంద్రంలో ఆందోళన చేపట్టారు. రాజకీయ కక్షతోనే చేస్తున్న దుష్ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు.

బొంరాస్‌పేట: మండల కేంద్రంలోని భూలక్ష్మి చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. అధికార పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు యాదగిరి, నాయకులు మహేందర్‌రెడ్డి, నారాయణరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



దుద్యాల్: ఆందోళన చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



బొంరాస్‌పేట: భూలక్ష్మి చౌరస్తాలో నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా

మాజీ ఎమ్మెల్యే మహేశ్ రెడ్డి

కుల్కచర్ల: కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటామని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం చౌడాపూర్ మండలం కొత్తపల్లి మాజీ సర్పంచ్ జాన్య నాయక్ ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఆయన అంత్యక్రియల్లో పాల్గొని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. తనను నమ్ముకున్న కార్యకర్తలకు ఎల్లవేళల అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు రాందాస్ నాయక్, చౌడాపూర్ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు సత్తినేని సుధాకర్ రెడ్డి, కొత్తపల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.

పంటల నష్ట పరిహారం అందజేయాలి

పూడూరు: వర్షాలకు దెబ్బతిన్న పంటల నష్ట పరిహారం అందించాలని బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు రహీస్‌మహ్మద్ ఖాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పక్షం రోజులుగా ఎడతెరిపిలేకుండా కురిసిన వర్షాలకు పత్తి, మొక్కజొన్న, కూరగాయలు నీట మునిగి పాడయ్యాయన్నారు. ఈ విషయంలో రైతులు తీవ్రంగా నష్టపోయారని గుర్తు చేశారు. వెంటనే వ్యవసాయ అధికారులు గ్రామాల్లో పర్యటించి పంటల వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు శివకుమార్, దర్శన్, తదితరులు పాల్గొన్నారు.

సీసీల సేవలు అభినందనీయం

ఏపీఎం శ్రీనివాస్



సీసీలను సన్మానించిన ఏపీఎం తదితరులు

యాలాల: ఐకేపీలో పదేళ్లుగా కమ్యూనిటీ కోఆర్డినేటర్‌గా సేవలందించడం అభినందనీయమని ఏపీఎం శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం బదిలీ అయిన బందెయ్య, నర్సింహులు, కృష్ణయ్య, రాజేశ్వరిలకు వీడ్కోలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ..డ్వాక్రా మహిళలకు బ్యాంకు లింకేజీ రుణాలు, గ్రామ సంఘాల అభివృద్ధికి కృషి చేశారన్నారు. అనంతరం మండల మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో సీసీలకు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ సిబ్బంది చిరంజీవి, షఫీ తదితరులు పాల్గొన్నారు.

పంటల నమోదు తప్పనిసరి

మొయినాబాద్‌రూరల్: సాగు చేసిన పంటల వివరాలను తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని ఏఓ అనురాధ తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ.. పంటల సాగు వివరాలను ఆన్‌లైన్ నమోదు చేసినట్లయితే పంటలు విక్రయంచేందుకు సులభతరం అవుతుందన్నారు. పంటలకు నష్టపరిహారం చెల్లించేందుకు వీలుంటుందని తెలిపారు.

ప్రభుత్వ కార్యాలయాలతో అభివృద్ధి

కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య



మాట్లాడుతున్న వెంకటయ్య

దుద్యాల్: ప్రభుత్వ సంబంధిత కార్యాలయాలను మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తే మరింత అభివృద్ధి సాధించొచ్చని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేరుగు వెంకటయ్య పేర్కొన్నారు. బుధవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. దుద్యాల్ మండల కేంద్రంకోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై పోరాటం చేసి సాధించుకున్నా విషయాన్ని గుర్తు చేశారు. ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం, ప్రభుత్వ జూనియర్, ఐటీఐ కళాశాల, ఏటీపీ సెంటర్‌లను మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తే అభివృద్ధి తథ్యమన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ తీరును నిరసిస్తూ మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన అధికార పార్టీ నాయకులు తిరుగుబాటు ప్రారంభించారు. సీఎం రేవంత్ రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతి రెడ్డి, కడా ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని మండల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వేణుగోపాల్, దుద్యాల్ మాజీ సర్పంచ్ ఖాజా, పీఏసీఎస్ డైరెక్టర్ ఖలీల్ పాషా, కుదురుమల్ల, దుద్యాల్, లగచర్ల, అల్లిఖాన్‌పల్లి, చిలుముల్ మైల్వార్, ఆలేడ్, వాల్యా నాయక్ తండా, తదితర గ్రామాలకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రశాంతంగా నిర్వహించుకోవాలి



మోమిన్‌పేట: నందివాగు ప్రాజెక్టు వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న సీఐ వెంకట్ తదితరులు



పరిగి: మాట్లాడుతున్న సీఐ శ్రీనివాస్‌రెడ్డి

సీఐలు వెంకట్, శ్రీనివాస్‌రెడ్డి

మోమిన్‌పేట: వినాయక నిమజ్జనాన్ని ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సీఐ వెంకట్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని నందివాగు ప్రాజెక్టు వద్ద నిమజ్జన ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం ప్రత్యేక పూజల తర్వాత ప్రారంభించాలన్నారు. చికటి పడే వరకు నిమజ్జన ప్రక్రియ పూర్తి కావాలని సూచించారు. ఆయన వెంట ఎంపీడీఓ విజయలక్ష్మి, డిప్యూటీ తహసీల్దార్ సురేశ్, ఎస్ఐ అరవింద్, కార్యదర్శి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

తాండూరు రూరల్‌లో..

తాండూరు రూరల్: పెద్దేముల్ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో గురువారం నిర్వహించనున్న వినాయక నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఎస్ఐ వేణుకుమార్ తెలిపారు. బుధవారం పోలీస్ స్టేషన్‌లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ..భక్తిశ్రద్ధలతో వేడుకలు జరుపుకోవాలని భక్తులకు సూచించారు. తింసన్‌పల్లి సమీపంలోని వాగులో నిమజ్జన ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

డీజేలకు అనుమతులు లేవు

పరిగి: పట్టణ కేంద్రంలోని వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. డీజేలకు అనుమతులు లేవని, మద్యం తాగి గొడవలు చేయొద్దని సూచించారు. హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సోమ రమేశ్‌కుమార్, ప్రధానకార్యదర్శి ముకుంద నాగేశ్వర్, లక్ష్మివేంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ సిద్ధాంతి పార్థసారధి మాట్లాడుతూ..ప్రతి కాలనీలో 6వ తేదీ వరకు పూర్తి చేయాలన్నారు. 7న గ్రహణం ఉందని, గ్రహణ కాలంలో నిమజ్జనం చేయొద్దని పేర్కొన్నారు. ఉత్తమ వినాయక మండపాలకు హిందు ఉత్సవ కమిటీ బహుమతులను ప్రకటించింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుడు నర్సింహులు, మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్‌కుమార్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్లు కృష్ణ, రవీంద్ర, వెంకటేశ్, ఉత్సవ కమిటీ నాయకులు ప్రవీణ్ కుమార్‌రెడ్డి, పెంటయ్య, శ్రీనివాస్, వేణుగోపాల్, కిషన్, నరేశ్‌కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి



ప్రధాన చౌరస్తాలో ఆందోళన వ్యక్తం చేస్తున్న బీజేపీ నేతలు తదితరులు

కుల్కచర్ల: మన ఊరు మనబడి పథకం ద్వారా నిర్వహించిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు వెంకటయ్య ముదిరాజ్, పీఎస్‌పీఎస్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ పేర్కొన్నారు. బుధవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో ఆందోళన వ్యక్తం చేసి అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మూడేండ్లు కావస్తున్న తాము నిర్వహించిన పనులకు సంబంధించిన బిల్లులను ఇప్పటివరకు మంజూరు చేయకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు, పాలకులు స్పందించి బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు కాటనిపల్లి అంజిలయ్య, జిల్లా కార్యవర్గ సభ్యుడు మైపాల్, నాయకులు చంద్రలింగం, రవిచందర్, అరవిందు, బొంరెడ్డిపల్లి వెంకటయ్య, కొత్తపల్లి వెంకటయ్య, చంద్రయ్య, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తీరొక్కపూలతో పూజలు

గణేశ్ నవరాత్రోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. నియోజకవర్గాల్లో ప్రతిష్ఠించిన ఆయా మండపాల వద్ద తీరొక్కపూలతో భక్తులు పూజలు చేపడుతున్నారు. నిర్వాహకులు ఆయా మండపాల వద్ద అన్నదానం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రాజకీయనాయకులు, భక్తులు పాల్గొని గణనాథుని ఆశీస్సులు తీసుకుంటున్నారు. కొందరు మండపాల నిర్వాహకులు బ్యాండు మేళా, ఆట పాటలతో నిమజ్జనానికి తరలిస్తున్నారు.



బషీరాబాద్: వినాయకుడికి పూజలు చేస్తున్న మాజీ ఎంపీపీ కరుణ, అజయ్‌ప్రసాద్ దంపతులు



తాండూరు రూరల్: గాజీపూర్‌లో గణనాథుడి పూజలో భక్తులు



బొంరాస్‌పేట: పూజలో డిప్యూటీ డీఎంహెచ్ఓ రవీంద్రయాదవ్



కొడంగల్ రూరల్: పెద్దనందిగామలో స్వామివారి సన్నిధిలో విద్యార్థులు